ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
గురువారం 04 ఏప్రిల్ 2024 పేజీలు 8

# పెద్దన్న ఎటువైపు..?



## రంగ ప్రవేశం చేసిన రమణ

## ప్రభుత్వ చొరవతో చిక్కుముడి వీడేనా?

## మలుపులు తిరుగుతున్న భూ భాగోతం

## ఆందోళనలో రియల్ బాధితులు

(నిజామాబాద్ ప్రతినిధి- ప్రజాజ్యోతి -ఎడ్ల సంజీవ్):

*నగరంలోని మాధవ నగర్ బైపాస్ రోడ్డులో పాంగ్ర (బి), బర్ధీపూర్ శివారులో గల 16.20 ఎకరాల భూమిలో వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్ వ్యవహారం కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించగా విచారణ జరుగుతోంది. ఈ విచారణను అడ్డుకునేందుకు 60 కోట్ల విలువ చేసే భూమిపై కన్నేసిన ఫైనాన్షియర్లు అధికార పార్టీ నేతలను ప్రసన్న చేసుకునే పనిలో పడ్డారు.ఈ అవినీతి వ్యవహారంలో టిజీవో సంఘం కీలక నేత తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. ఆ ఫైనాన్షియర్ల ముఠా మేస్త్రీతో వ్యాపార భాగస్వామి అయిన ఆ అధికారి, జిల్లాకు పెద్దన్నగా ఉన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో విచారణ నిలిపి వేయించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు అనతి కాలంలోనే రియల్ వ్యాపారంలో రింగ్ మాస్టర్ గా పేరుగాంచిన మరో బడా వ్యాపారి బాధితుల మధ్య చీలిక తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. విభజించు... పాలించు అనే బ్రిటిష్ విధానాన్ని ఒంట పట్టించుకున్న ఆయన, బాధితులను రెండు వర్గాలుగా చీల్చి తమకు అనుకూలంగా మలుచుకునేందుకు స్కెచ్ వేశారు.*

### ఊసరి వెల్లి అవతారమెత్తిన వడ్డీ వ్యాపారులు

జిల్లాలో అనేక మంది డబ్బులు అద్దెకిచ్చే వ్యాపారులు రూపం మార్చారు. గతంలో అప్పు తీసుకునే వారి ఆస్తులను మార్ట్ గేజ్ చేసుకొని డబ్బులు అద్దెకు ఇచ్చేవారు. ఇటీవల ఈ వ్యాపారం కాస్తా ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది.అర కోటికి పైగా అప్పు ఇస్తే కోటికి పైగా విలువ చేసే ఆస్తులను సెక్యూరిటీ పేరుతో సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం అసలు,వడ్డీ చెల్లించడంలో కొంచెం ఆలస్యమైనా ఆ ఆస్తులను ఇతరులకు విక్రయిస్తూ ఆపదలో ఉన్నవారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో అనేకంగా జరుగుతున్నాయి. నిజామాబాద్, ఆర్మూర్, పెర్కిట్, అంకాపూర్, మామిడి పల్లి,వర్ని, బాన్స్ వాడ తదితర ప్రాంతాల్లో ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఆర్థిక ఆపదలో ఉన్న వారి బలహీనతలను సొమ్ము చేసుకొంటూ ఇల్లు గుల్ల చేస్తున్నారు. ఈ కోవాకు చెందిన ఫైనాన్సియర్స్ మాధవ నగర్ బైపాస్ రోడ్ లో విలువైన భూమిని కాజేస్తున్నారు.

అనధికారికంగా వడ్డీ వ్యాపారం చేయడమే గాక అమాయకుల కుటుంబాలను కూల దోస్తున్నారు.

### ఈ వ్యవహారంలో తప్పెవరిది..??

పట్టేధారుల నుంచి ఈ భూమిని కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకున్న జే జే డెవలపర్స్ 2020 సం.లో సుమారు 70 మంది అమాయకులకు ప్లాట్లు విక్రయించి రూ .10 కోట్ల రూ.లు వసూలు చేసారు.ఈ మేరకు వారు కొనుగోలుదారులకు అగ్రిమెంట్లు చేసి ఇచ్చారు.ఆ తర్వాత పట్టేదారులకు పూర్తి స్థాయిలో డబ్బులు మిగతా 2లో..

# కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

## సబ్ కలెక్టర్ కిరణ్ కుమార్



మాక్లూర్ , ప్రజాజ్యోతి :
మాక్లూర్ మండల పరిధిలోని కల్లెడ కొనుగోలు కేంద్రాన్ని ఆడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు.కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ ఆన్‌లైన్ చేయాలని అధికారులకు సూచించారు.గన్నీ బ్యాగులను పరిశీలించి రైతులకు అందజేసిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేముందు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసీఓ శ్రీనివాస్ రావు,డీసీఏ పాపయ్య,ఆర్మూర్ క్లస్టర్ సత్యనారాయణ,మానిటరింగ్ ఆఫీసర్ రవీందర్ సింగ్,సొసైటీ చైర్మన్ బురోళ్ళ అశోక్,డైరెక్టర్ గంగారం, కార్యదర్శి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన యూనివర్సిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు - కొమిర శ్రీశైలం

తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 03:



తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కొమిర శ్రీశైలం గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు శ్రీశైలం గారు మాట్లాడుతూ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అనడం జరిగింది. దానితోపాటు తెలంగాణ యూనివర్సిటీ అనేది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధించడం జరిగింది కాబట్టి యూనివర్సిటీకి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించాలి అని అన్నారు. మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి యూనివర్సిటీ అభివృద్ధికి నోచుకోలేదు కాబట్టి ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడినందున నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా కాంటాక్ట్ అధ్యాపకుల , అవుట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి ఆయన మాట్లాడడం జరిగింది యూనివర్సిటీలోని పాలకమండలి మరియు రిజిస్టర్ అదేవిధంగా వైస్ చాన్సలర్ ల నియామకాలను పారదర్శకంగా జరిపించాలని ఆయన కోరడం జరిగింది.

# ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంలో చేరిక

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 03:



విద్యారంగ సమస్య పరిష్కారం కోసం విద్యార్థి సమరశీల పోరాటాల నిర్మాణానికై పోరాడాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాన్ని బలోపేతనికి కృషి చేయాలని ఈరోజు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏఐపీఎస్సీ నాయకులను ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంలోకి లోకి సిపిఐ ఎం ల్ ) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా ఆధ్వర్యంలో విద్యార్థి సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఏం ల్ ) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా మాట్లాడుతూ .. విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికై నిరంతరం పోరాడాలని మొన్న జరిగినటువంటి జేఎన్టీయూ ఎలక్షన్స్ లో ఏఐ ఎస్ ఏ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించి జేఎన్టీయూ ప్రెసిడెంట్గా ధనుంజయ్ ను ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం నుండి ఎన్నిక కావడం జరిగిందని ... దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాల్లో ఏఐఎస్ఏ తురుకైన పాత్ర పోషిస్తూ సమరశీల పోరాటాలకు నడుపుతుందని ఇందులో భాగంగానే ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంలో చేరిన కామ్రేడ్ కిరణ్, జ్వాల, అపూర్వ, తనుశ్రీ, మేఘన, హర్షిత తదితరులను ఏఐఎస్ఏ విద్యార్థి సంఘములోకీ ఆహ్వానించడం జరిగిందని .. కామ్రేడ్ కిరణ్ కు, జ్వాల కు ఏఐ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ బాధ్యతలను ఇవ్వడం జరిగిందని.. ఈ సందర్భంగా వారు తెలియజేయడం వారు తెలియజేయడం జరిగింది.

